

# తెలుగు జానపద కథలు



# ప్రపంచ జానపద కథలు

సంకలనం

శ్రీచైతన్య

# తెలుగు జానపద కథలు



సంకలనం

**శ్రీచైతన్య**

వెల రూ.30

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | బహుమానాల రాజు | 5 |
| 2. | ఉన్నతుడు | 5 |
| 3. | శాపవిమోచనం | 8 |
| 4. | పాషండుడి నిర్లక్ష్యం | 10 |
| 5. | సేనాని ఎన్నిక | 16 |
| 6. | రాజ లక్షణం | 18 |
| 7. | కొత్త న్యాయాధికారి | 21 |
| 8. | కవి గొప్పతనం | 24 |
| 9. | కొత్త అశ్వికుడు | 27 |
| 10. | పెళ్లి షరతు | 30 |
| 11. | పొగడ్తలు | 33 |
| 12. | పనికిరాని ఆలోచనలు | 35 |
| 13. | పాలరుచి | 36 |
| 14. | పనికిరాని శాసనం | 39 |
| 15. | కళాభిరుచి | 42 |
| 16. | రాజుగారి కలలు | 45 |
| 17. | అన్నీ తెలిసినవాడు | 50 |
| 18. | కాకుల లెక్క | 50 |
| 19. | జ్ఞానోదయం | 54 |
| 20. | విద్యాధికారి | 54 |
| 21. | నిధుల రహస్యం | 57 |
| 22. | నిజమైన వైద్యుడు | 62 |
| 23. | ధర్మదేవత | 65 |
| 24. | రద్దులరాజు కథ | 69 |

## 1. బహుమానాల రాజు

చంద్రనగరాన్నేలే సుందరవర్మ అనే రాజుకు, మొదటినుంచీ బహుమానాల పిచ్చి వుండేది. అయితే, వృద్ధాప్యదశ సమీపించేసరికి, అది మరీ మితి మీరిపోవడంతో, మంత్రి ఆయన పక్కనే వుంటూ అడ్డుపడుతూండేవాడు.

ఒకనాడు రాజు, మంత్రి మరికొందరు సేవకులతో ఉద్యానంలో విహరిస్తూండగా, ఆయనకొక కొత్తరకం పిట్ట కనిపించింది. రాజు భటుణ్ణి పంపి పిట్టను పట్టి తెప్పించి, "ఈ పిట్ట పేరేమిటి ?" అని అడిగాడు.

అక్కడ వున్నవారిలో ఎవరూ చెప్పలేకపోయారు. అయితే, ఒకడు ముందుకు వచ్చి, "అది కొత్త పిట్టగదా, ప్రభూ ! దాని పేరేమిటో దాన్నే అడగాలి," అన్నాడు.

"బాగా చెప్పావు," అంటూ రాజు తన చేతి కంకణం ఒకటి తీసి వాడికిచ్చి, పిట్టను పేరడిగాడు. అది పలకలేదు. అంతలో ఒకడు, "ప్రభూ, పిట్టకుచెవులు లేవుగదా ! మీరేం అడిగినా, దానికి వినిపించదు," అన్నాడు.

వాడి జవాబుకు మెచ్చుకుని రాజు, వాడికి మరొక కంకణం బహూకరించాడు. పిట్టను అడ్డం పెట్టుకుని అక్కడ వున్నవాళ్ళు ఆయననుంచి బహుమానరూపంలో నగలన్నీ హరించగలరని గుర్తించి, మంత్రి భటుడికి సైగచేసి పిట్టను విడిచిపెట్టించాడు.

పిట్ట ఎగిరిపోవడం చూసి రాజు వ్యాకులపడుతూండగా మంత్రి ఆయనతో, "దానికి పేరు తెలీదు, మాట వినలేదు, అలాంటిది మన దగ్గిరెందుకు ? ఎగిరిపోవడమే మేలు," అన్నాడు.

"శభాష్ ! మంత్రిగారు ఆణిముత్యాల్లాంటి పలుకులు పలికారు !" అంటూ రాజు తన మెడలోని రత్నాలహారం తీసి మంత్రి మెడలో వేశాడు !

## 2. ఉన్నతుడు

కర్పూరదేశాన్ని పాలించే మాణిక్యవర్మ ఆస్థానంలో, గంగాధరమిశ్రుడనే కవి వుండేవాడు. ఆయన రాజుకు బాల్యమిత్రుడు. ఎన్నో చక్కని కావ్యాలు రాసి, సాహిత్యప్రియుడైన మాణిక్యవర్మకు మరింత సన్నిహితుడయ్యాడు.

ఒకసారి మాణిక్యవర్మ రానున్న తన జన్మదినోత్సవంనాడు, రాజ్యంలోని ఒక గొప్ప కవిని మాన్యాలూ, అగ్రహారాలూ యిచ్చి సన్మానించాలనుకున్నాడు. ఆ సన్మానం ఎవరికి జరిగేదీ, జన్మదినోత్సవానికి కొంచెం ముందుగా తెలియచేయబడుతుందని ప్రకటించాడు.

ఇది జరిగిన కొద్దిరోజుల తరువాత, ఒకనాడు గంగాధరమిశ్రుడు తన యింట కొందరు కవిమిత్రులతో గోష్ఠి జరుపుతూండగా, సుధాకరుడనే పండితుడు, “విరించి పట్టణంలో వుండే స్వర్ణకుంతలుడనే కవిని మహారాజు సన్మానించదలచినట్టు నాకు తెలిసింది. ఈ సంగతి ఆయనకు తెలియచేస్తూ, తన జన్మదినం నాటికి రావలసిందిగా మహారాజు మనిషి ద్వారా కబురు చేశాడు,” అన్నాడు.

“ఇది నమ్మశక్యంగా లేదు. మహారాజుకి సన్నిహితుడైన గంగాధరుడికి తెలియని సంగతి, నీకు తెలియడం ఆశ్చర్యంగా వున్నది,” అన్నాడొక కవి.

“మహారాజుగారు విరించిపట్టణానికి పంపిన భటుడి భార్య, మా ఇంట పనిచేసే దాసీకి స్నేహితురాలు. ఈ సంగతి దాని ద్వారా తెలిసింది,” అన్నాడు సుధాకరుడు.

ఈ వివరాలు విన్నాక గంగాధరమిశ్రుడికి చెప్పరానంత ఆవేశం కలిగింది. కవులంతా వెళ్ళిపోయాక, ఆయన రాజు మాణిక్యవర్మ దగ్గిరకు వెళ్ళి, “తమరు జన్మదినోత్సవంనాడు సత్కరించబోయే కవి విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్టు, నగరంలో వదంతి లేచింది. ఆ ఘనుడైన కవి ఎవరో నేను తెలుసుకోవచ్చా ?” అని అడిగాడు.

మాణిక్యవర్మ నవ్వుతూ, “నా ప్రాణమిత్రుడివైన నీకు, యీ విషయం ముందే తెలియచెయ్యవలసింది ! విరించిపట్టణంలో వుండే స్వర్ణకుంతలుడనే కవిని సత్కరించవదలిచాను,” అన్నాడు.

గంగాధరమిశ్రుడు ఒకటి, రెండు క్షణాలు మౌనంగా వూరుకుని, “ప్రభూ, యీ సత్కారం నాకే లభిస్తుందని, నగరంలో అంతా విశ్వసించారు. తమ నిర్ణయాన్ని ప్రశ్నించడం కాదు; తమవద్ద నాకుగల చనువుకొద్దీ అడుగుతున్నాను. ఈ సత్కారం నాకు జరగకపోవడానికి గల కారణం తెలుసుకోవచ్చా ?” అన్నాడు.

ఆయన భార్య, భర్త తిరిగి పరమమూర్ఖుడిలా ప్రవర్తిస్తున్నాడన్న కోపంతో గట్టిగా పళ్ళు కొరికింది. అది చూసి భూస్వామి, నౌకరుతో, "కొరడా దెబ్బలు కాదు వీడి ముక్కు కొరికి వెయ్యి !" అన్నాడు.

భూస్వామి భార్యకు మతిపోయినట్టయింది. ఆమె, ఆ శిక్షను ఆపమన్నట్టుగా చేతులు వూపింది. భూస్వామి, తన భార్యే వాడి ముక్కు కొరకదలచిందని భావించి, నౌకరుతో, "ఒరే, ఆగు ! నా భార్యే వాడి ముక్కు కొరికేస్తుంది," అన్నాడు.

రాజు, ఇది విని పొట్టచెక్కలయ్యేలా నవ్వాడు. తర్వాత ఆయన అక్కడినుంచి బయలుదేరిపోతూ, "నువ్వు న్యాయాధికారిగా కన్నా, నా కొలువులో విదూషకుడిగా బాగా రాణించగలవు. ఇక్కడ న్యాయాధికారి పదవికి మరొకరిని పంపుతాను," అని చెప్పాడు.

## 8, కవి గొప్పతనం

విశాఖదత్తుడనే రాజు, వత్సదేశపు సింహాసనం అధిష్ఠించాక, దేశంలో కవులకు బొత్తిగా ఆదరణ లేకుండా పోయింది. ఇందుకు కారణం, ఆయన మంత్రి మంజునాధుడు. ఏ పనీపాటూ చేతకాని వాళ్ళే, కవిత్వం చెప్పుకుని బతుకుతారన్న దురభిప్రాయం, ఆయనకున్నది. "కవులను పోషించడం శుద్ధదండగ. అందువల్ల, ఖజానా ఖాళీ అవడం తప్ప, దేశానికి కలిగే మేలు చిన్నమెత్తు వుండదు !" అని మంత్రి తరచు రాజుతో చెపుతూండేవాడు.

విశాఖదత్తుడికి స్వతహాగా కవుల పోషణపట్ల ఆసక్తి వున్నది. కాని, వయోవృద్ధుడూ, తనకు అనేక సందర్భాలలో చక్కని సలహాలిచ్చి సాయపడినవాడూ అయిన, మంత్రి మాటను తోసిపుచ్చడానికి సంకోచించేవాడు.

ఒకనాడు విశాఖదత్తుడి వద్దకు, యువకుడూ, స్ఫురద్రూపీ అయిన చాంద్రాయణుడు అనే కవి వచ్చి, రాజుకు తన పేరు చెప్పుకుని, "మహాప్రభూ, నేను, తమ తాతగారి వద్ద ఆస్థానకవిగా వున్న, సుధాకరభట్టారకుడి మనమడిని. రాజాదరణలేక మా కుటుంబం, ఇప్పుడు దరిద్రావస్థలో వున్నది. మా

తాతగారిలాగా, నేను కూడా కవిత్వం చెప్పగలను. ఏకకాలంలో అష్టావధాన, శతావధానాలు చెయ్యగలగడం, నా ప్రత్యేకత. నా విద్యను తమముందు ప్రదర్శించి, రాజాశ్రయం సంపాదించాలన్న ఆశతో వచ్చాను," అన్నాడు.

తన రాజ్యానికి ఒకప్పుడు ఎంతో కీర్తిప్రతిష్ఠలు సంపాదించిపెట్టిన, సుధాకరభట్టారకుడి కుటుంబం, దీనావస్థలో వుండడం, విశాఖదత్తుడికి చాలా బాధ కలిగించింది. ఎంతో ఆత్మవిశ్వాసంతో, రాజసభలో తన ప్రజ్ఞను ప్రదర్శిస్తానంటూ వచ్చిన, ఆ యువకుణ్ణి చూడగానే ఆయనకు ముచ్చట వేసింది.

విశాఖదత్తుడు, చాంద్రాయణుడితో ఏదో చెప్పబోతూండగా, అంతలో మంత్రి మంజునాథుడు ఆయనకు అడ్డుపడి, చాంద్రాయణుడితో, "మీ తాతగారయిన సుధాకరభట్టారకులవారి గొప్పతనం, మాకెవరికీ తెలియంది కాదు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవడం, లోకసహజం. నువ్వు వయసూ, మంచి దేహదారుఢ్యం వున్నవాడివి. ఇలా కవిత్వాన్ని నమ్ముకోకపోతే మరేదైనా పని చేసుకుని హాయిగా బతకడానికి ఎందుకు ప్రయత్నించకూడదు ?" అని ప్రశ్నించాడు.

ఒక దేశపు మంత్రి అలా మాట్లాడడం విని, చాంద్రాయణుడు ఒక క్షణకాలం నివ్వెరపోయి, అంతలోనే తేరుకుని, "నేను ఉదరపోషణార్థం రాజాశ్రయం కోరి వచ్చిన మాట వాస్తవమే. కవిత్వం చెప్పడం, నా ప్రత్యేక అర్హత కాబట్టి, ఆ కారణంగా నాకు రాజాశ్రయం లభిస్తుందనుకున్నాను. అలాకాక, మహారాజుగారు మరేవిధంగానైనా తమ కొలువులో ఆశ్రయం కల్పిస్తానన్నా, అందుకూ సిద్ధమే," అన్నాడు.

విశాఖదత్తుడు, చాంద్రాయణుడి వినయానికి సంతోషించి, మంత్రి మంజునాథుణ్ణి సమాధానపరుస్తున్నట్టుగా, "మహామంత్రీ ! ఇబ్బందులలో వుండి, ఈ యువకుడు మనను కొలువు ఇప్పించవలసిందిగా వేడుకుంటున్నాడు. మనం ఇతడి తాతగారిపట్ల గల గౌరవం కొద్దీ అయినా, ఏదైనా ఉద్యోగం యివ్వగలమేమో ఆలోచించండి," అన్నాడు.

ఇది విన్న చంద్రకాంతుడు పరమానందం చెందాడు. కొద్దిరోజుల తర్వాత, అతడికి చంపకవల్లితో వైభవంగా వివాహం జరిగింది.

అంతవరకు చదువుసంధ్యలూ, రాచమర్యాదలూ ఏమాత్రం తెలియని చంపకవల్లి, సంవత్సరం తిరక్కుండానే గురువు వల్ల తగిన శిక్షన పొంది, రాజుకు తగిన పట్టమహిషి అన్న పేరు తెచ్చుకున్నది.

## 11. పొగడ్తలు

ఆదిత్యసేనుడు అనే రాజు ఆస్థానంలో చాలామంది ఉద్యోగులుండేవారు. వాళ్ళు ఏమాత్రం అవకాశం దొరికినా, ఆయనను అంతవాడివి, ఇంతవాడివి అంటూ ముఖస్తుతితో, పొగడ్తలతో విసిగిస్తూ వుండేవాళ్ళు. రాజుకు వాళ్ళ పొగడ్తలు నిజాయితీతో అనేవి కాదని తెలుసు.

ఒకనాటి రాత్రి, భరించలేనంత చలి వేస్తున్నా, ఆదిత్యసేనుడు రాజప్రాసాదం వదిలి బయలుదేరాడు. ఎక్కడైనా ముఖస్తుతి పరాయణుడు కాని నిజాయితీపరుడు కనిపిస్తాడేమో చూడాలనిపించిందాయనకు.

రాజు నిండుగా ఒక శాలువా కప్పుకుని, వీధి వెంట నడవసాగాడు. కొంతదూరం వెళ్ళాక, ఆయనకు ఒక ఇంటి అరుగుమీద ముడుచుకు పడుకున్న మనిషి ఒకడు కనిపించాడు.

ఆదిత్యసేనుడు అతణ్ణి సమీపించి, “నీకు చలిపుట్టడంలేదా ?” అని అడిగాడు.

అందుకు వాడు, “నేను కప్పుకున్నది చిరుగుల పాత. అందువల్ల, చలిగాలి ఒకవైపు చిరిగిన కంతల్లో ప్రవేశించి, మరొకవైపు కంతల్లో నుంచి బయటికి పోతుంది. కాని, చలిగాలి మీరు కప్పుకున్న శాలువాలో ప్రవేశించిందో ఇక దానికి బయటికి పోయే అవకాశం వుండదు. ఆ కారణంగా, మీరు చలిని తట్టుకోలేకపోతున్నారు ; నేను తట్టుకోగలుగుతున్నాను !” అన్నాడు.

రాజుకు, వాడి హాస్యధోరణి నవ్వు తెప్పించింది. ఆయన, వాణ్ణి “నా దగ్గిర నూరు బంగారుకాసులున్నవి. వాటిల్లో ఇరవై నీకిస్తాను. నన్ను రాజంతటివాడివని పొగడగలవా ?” అని అడిగాడు.

# ప్రపంచ జానపద కథలు



సంకలనం

శ్రీచైతన్య

వెల రూ.30

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మంచివాడు - చెడ్డవాడు | 5 |
| 2. | కాపూ - తోడేలూ | 6 |
| 3. | మోసగాళ్ళ నగరం | 10 |
| 4. | ఏనుగు ఈటె | 15 |
| 5. | చేపల పంట | 20 |
| 6. | బాధోజీ భట్టు చేసిన పంపకం | 23 |
| 7. | రెండు అద్భుతాలు ! | 25 |
| 8. | వీలునామా | 28 |
| 9. | బంగారు గింజలు | 33 |
| 10. | తాపూ చేసిన త్యాగం | 36 |
| 11. | అరకానీ కథ | 38 |
| 12. | అదృష్టవంతుడైన మిస్కిన్ | 41 |
| 13. | ప్రపంచ సృష్టి ! | 46 |
| 14. | దొంగకాని దొంగ | 49 |
| 15. | మాయలాడి | 53 |
| 16. | నిండు కూజా | 56 |
| 17. | నాగకిరీటం | 59 |
| 18. | ముసలి అదృష్టదేవత | 62 |
| 19. | ఇదుగో వచ్చాను | 65 |
| 20. | రాజైన రైతు | 68 |
| 21. | ఉపాయం | 70 |

పెట్టినందుకు తోడేలుమనిషి నాభార్యమీద పగతీర్చుకోవాలని చూశాడు !” అనుకున్నాడు కాపు.

అప్పుడు చెట్టు నిలువునా తగలబడుతున్నది. కాపు తన ఆవును తీసుకుని గబగబా ఇంటికి వెళ్ళిపోయాడు. ఆ నిప్పే అరణ్యంలో చాలా భాగం తన పొట్టన పెట్టుకున్నది. అయితే కాపూ, అతని భార్యా ఆవును పెట్టుకుని చాలాకాలం సుఖంగా బతికారు.

## 3. మోసగాళ్ల నగరం

ఒకప్పుడు బాగ్దాదు నగరంలో ధనికుడైన వర్తకుడొకడుండేవాడు. ఆయన ప్రపంచమంతా తిరిగివచ్చాడు గాని, కొండల మధ్య ఉండే ఒక నగరానికి ఎన్నడూ వెళ్ళలేదు. ఆ నగరం నుంచి వచ్చిన ఒక బాటసారిని ఆయన కలుసుకోవటం తటస్థించింది.

“ఆ నగరంలో ఏ వస్తువులకు ఎక్కువ గిరాకీ ఉంటుంది?” అని వర్తకుడు బాటసారిని అడిగాడు. చందనపు చెక్కకు మంచిధర వస్తుందని బాటసారి చెప్పాడు.

సరేనని, వర్తకుడు తనవద్ద ఉన్న డబ్బుతో దొరికినంత చందనపు చెక్క కొని దాన్ని తీసుకుని కొండలమధ్య ఉండే నగరానికి బయలుదేరాడు. ఆయన నగరాన్ని చేరవస్తుండగా, ఒక ముసలిది తన గొర్రెలను తోలుకువస్తూ ఎదురుపడి, ఆయన పరదేశీ వర్తకుడని తెలుసుకుని, “జాగర్త, నాయనా ! ఈ నగరంలో వాళ్ళు పచ్చి దొంగలు. పరదేశీలను మహామోసగిస్తారు !” అని హెచ్చరించి తన దారిన తాను వెళ్ళిపోయింది.

వర్తకుడు నగరద్వారం చేరేసరికి పూర్తిగా చీకటి పడింది. ద్వారం మూసేశారు. తెల్లవార్లూ బయటనే గడిపి, ఆయన మర్నాడు నగరద్వారం దాటాడో లేదో ఒక మనిషి పలకరించి ప్రశ్నలు వేశాడు.

“మాది బాగ్దాదు. ఈ నగరంలో చందనపు చెక్కకు మంచిధర ఉన్నదని విని ఆ సరుకు అమ్మకానికి తెచ్చాను,” అని వర్తకుడు చెప్పాడు.

"ఎవరా చెప్పినవాడు ? మాకు చందనం కర్ర వంటచెరుకుగా తప్ప పనికిరాదు. వంటచెరుకుకు ఎవరన్నా పెద్ద ధర పెడతారా ?" అంటూ కొత్తవాడు తన దారిన తాను వెళ్ళాడు.

ఆ మాట కూడా నిజమో, అబద్ధమో వర్తకుడు తేల్చుకోలేకపోయాడు. ఆయన తన సరుకుతో సహా ఒక వంట వాడి ఇంటికి వెళ్ళి అక్కడ బస తీసుకున్నాడు. తరవాత ఆయన ఆ ఇంటి ఆవరణలోకి రాగా ఒక వింత దృశ్యం కనబడింది. నగరద్వారం వద్ద తనను పలకరించినవాడూ, మరొకడూ కలిసి ఆరుబయట పొయ్యిపెట్టి మంట చేస్తున్నారు. వారు వంట చెరుకుగా వాడుతున్నవి చందనపు కర్రలే !

ఇది చూడగానే వర్తకుడి గుండె జారిపోయింది. ఆ మనిషి చెప్పినది నిజమే; ఈ నగరంలో చందనాన్ని వంటచెరుకుగా వాడతారు. తన సరుకంతా అమ్మినా కొద్దిపాటి వెండి తప్ప రాదు.

వర్తకుడు దగ్గిరకి వచ్చాక ఆ మనుషులు "మీ సరుకు అమ్ముతారా?" అని అడిగాడు.

"దానికి ఏమిస్తారు ?" అని వర్తకుడు అడిగాడు.

"అదే బరువుగల సరుకు మీరు ఏది అడిగినా ఇస్తాం," అన్నారు వాళ్ళు. అందుకు సమ్మతించి వర్తకుడు తాను తెచ్చిన చందనం కర్రల కట్టలు వారికి ఇచ్చేశాడు.

తరవాత ఆయన నగరం చూడటానికి బయలుదేరాడు. దారిలో ఒక ఒంటికన్నువాడు ఆయనను సమీపించి, చెయ్యి గట్టిగా పట్టుకుని, "ఇదుగో, నా కన్ను పోగొట్టినవాడివి నువ్వే! ఈసారి తప్పించుకుపోలేవులే !" అని కేకలు పెట్టాడు.

నలుగురూ చుట్టూ మూగారు. "నువ్వెవరో, నేనెరగను. ఈక్షణం దాకా నిన్ను చూడనైనాలేదు. నేనీ ఊరికి రావటం ఇదే మొదటిసారి. నీ కన్ను నేను పోగొట్టానంటావేమిటి?'' అని వర్తకుడు ఆశ్చర్యంగా అడిగాడు. విడిపించుకోవటానికి ప్రయత్నిస్తూ.

# 19. ఇదుగో వచ్చాను

వెయ్యి సంవత్సరాల క్రితం హాంగీ చౌ నగరంలో ఒక ప్రసిద్ధుడైన గజదొంగ ఉండేవాడు. వాడి అసలు పేరేమిటో, మనిషి ఎలా ఉంటాడో ఎవరికీ తెలియదు. వాడు ఎన్ని ఇళ్ళల్లోనో జొరబడి ఎన్నో దొంగతనాలు చేసినప్పటికీ, వాణ్ణి కళ్ళతో చూసినవారు లేరు.

అయితే వాడు దొంగతనం చేసినప్పుడల్లా ఇంటి లోపలి గోడమీద "ఇదుగో వచ్చాను" అని రాస్తూ ఉండేవాడు.

ఈ కారణం చేత అందరూ వాణ్ణి "ఇదుగో వచ్చాను" అనేవాళ్ళు.

రానురాను "ఇదుగో వచ్చాను" దొంగతనాలు దుర్భరమైపోయాయి. ఈ గజదొంగ బారినుంచి తమకు కాపాడవలసిందిగా వారు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. "ఇదుగోవచ్చాను" అన్న దొంగకోసం నగరమంతా గాలించి పట్టుకోవలసిందని నగరపు న్యాయాధికారి రక్షక భటులను ఆజ్ఞాపించాడు. ఈ దొంగను పట్టుకోవటానిక ఆయన ఒక గడువు కూడా ఏర్పరిచాడు.

రక్షకభటులు పెద్ద చిక్కులో పడ్డారు. దొంగ చూడబోతే దేవాంతకుడు. వాడు ఎవడో, ఎలా ఉంటాడో, ఎక్కడ ఉంటాడో చెప్పగలవాడు ఒక్కడూ లేడు. అటువంటివాణ్ణి ఇన్ని రోజులలోగా పట్టుకోవాలి అంటే అది సులవైన పనికాదు.

అయినప్పటికీ దీక్షతో పనిచేస్తే సాధించరానిదంటూ ఉండదు గనక, రక్షకభటులు ఒక మనిషిని పట్టి న్యాయాధికారి వద్దకు తెచ్చి, "అయ్యా, వీడే "ఇదుగో వచ్చాను." వీడికి శిక్ష విధించి నగరానికి పీడ విరగడ చెయ్యండి !" అని చెప్పారు.

"గజదొంగ వీడేననటానికి సాక్ష్యం ఏమిటి ?" అని న్యాయాధికారి అడిగాడు.

"మేము బహు శ్రద్ధగా ఆచూకీ చేసి, ఎంతో శ్రమపడి వీణ్ణి పట్టుకున్నాము. మీరు మా మాటయందు విశ్వాసం ఉంచవచ్చును !" అన్నారు రక్షకభటులు ఏకకంఠంగా.

"మహాప్రభూ, వీళ్ళు తమ బాధ్యత వదిలించుకోవటానికిగాను ఎవరినో ఒకరిని పట్టుకుందామనుకున్నారు. నా కర్మకొద్దీ నేను వీళ్ళకు దొరికాను !" అన్నాడు పట్టుబడినవాడు.

న్యాయాధికారి అనుమానంలో పడటం చూసి రక్షకభటుల నాయకుడైన కొత్వాలు, "వీడి మాటలు నమ్మి వీణ్ణి విడిచిపుచ్చేరు ! వీడే అసలు దొంగ. వీణ్ణి పట్టుకునేసరికి మా తల ప్రాణాలు తోకకు వచ్చాయి. ఇప్పుడు విడిచిపుచ్చారో వీడు మరి దొరకడు !" అని గట్టిగా చెప్పాడు.

కొత్వాలు అంత గట్టిగా చెప్పిన మీదట న్యాయాధికారి, "సరే ప్రస్తుతానికి ఖైదులో ఉంచండి. విచారణలో నిజం తేలుతుంది !" అన్నాడు.

పట్టుబడినవాడు నిజంగా గజదొంగే. వాడు ఖైదులో అడుగుపెడుతూనే జైలు అధికారితో ఎంతో వినయంగా, "అయ్యా, కొత్త ఖైదీలు ఉత్త చేతులతో తమవద్దకు రావటం ఆచారం కాదు. కాని ఏం చెయ్యను. రక్షకభటులు నన్ను పట్టుకున్నప్పుడు నా దగ్గిర ఉన్నదంతా ఊడగొట్టి లాగేసుకున్నారు.

తమకు అభ్యంతరం లేకపోతే, కొండదేవర గుడికివెళ్ళి, అక్కడ పగిలిన ఇటుక రాయికింద నేను దాచుకున్న వెండి తెచ్చుకోండి," అన్నాడు.

జైలు అధికారి ఈ మాటలు నమ్మలేదు. కాని తీరా వెళ్ళి చూస్తే, ఖైదీ చెప్పినచోట ఒకే శేరు వెండి దొరికింది.

ఇది మొదలు జైలు అధికారి, ఖైదీని చక్కగా చూస్తూ వాడితో చాలా సఖ్యంగా ఉండసాగాడు.

కొద్దిరోజులు పోనిచ్చి ఖైదీ జైలు అధికారితో, "వంతెనకింద కూడా కొద్ది మొత్తం దాచుకున్నాను. అదికూడా తెచ్చేసుకోరాదా ?" అన్నాడు.

"వంతెన మీద ఎప్పుడూ జనం తిరుగుతూంటారే !" అన్నాడు జైలు అధికారి.

"నదిలో బట్టలు ఉతకటానికి వెళ్ళినట్టుగా గంప తీసుకుపొండి. డబ్బు తీసి గంపలో పెట్టుకుని, దానిపైన గుడ్డలు కప్పేస్తే నరమానవుడికి తెలియదు!" అన్నాడు ఖైదీ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telugu+Janapada+Kathalu+Prapancha+Janapada+Kathalu**

* * *